క్లుప్తంగా

21న మందకృష్ణ రాక

కొత్తూరు: ఈ నెల 21న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ షాద్‌నగర్ నియోజకవర్గానికి రానున్నట్లు ఆ సంఘం నియోజకవర్గ ఇన్‌చార్జి పెంటనోళ్ల రవికుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. త్వరలో హైదరాబాద్‌లో నిర్వహించనున్న విశ్వరూప మహాసభ సన్నాహాక కార్యక్రమంలో పాల్గొనడానికి మందకృష్ణ వస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమానికి అధిక సంఖ్యలో ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు అనుబంధ సంఘాల నాయకులు తరలిరావాలని కోరారు.

హెల్మెట్‌తో ప్రాణాలకు భరోసా

పాలమూరు చారిటబుల్ ట్రస్టు చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి



హెల్మెట్లను పంపిణీ చేస్తున్న విష్ణువర్ధన్‌రెడ్డి

షాద్‌నగర్: ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించి ప్రాణాలను కాపాడుకోవాలని పాలమూరు చారిటబుల్ ట్రస్టు చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. ట్రస్టు ఆధ్వర్యంలో మంగళవారం యువతకు ఉచిత డ్రైవింగ్ లైసెన్సు, హెల్మెట్‌లను అందజేశారు. విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ.. ఎంతో మంది యువత డ్రైవింగ్ లైసెన్సులు లేకుండా వాహనాలు నడిపిస్తున్నారని అన్నారు. హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపిస్తుండటంతో చాలా మంది ప్రమాదాల బారిన పడి ప్రాణాలు కోల్పోతున్నారని చెప్పారు. ట్రస్టు ఆధ్వర్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా డ్రైవింగ్ లైసెన్సులు లేని వారికి ఉచితంగా లైసెన్సులు ఇప్పించడంలో పాటుగా హెల్మెట్‌లను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు విజయ్‌భాస్కర్, మోహన్‌సింగ్, నర్సింహ్మా యాదవ్, ప్రదీప్ పాల్గొన్నారు.


ఉపాధ్యాయులతో వాగ్వాదం



ఉపాధ్యాయులతో వాగ్వాదం చేస్తున్న గ్రామస్తులు

కేశంపేట: ఉపాధ్యాయులు సమయపాలన పాటించకుండా, విద్యార్థులకు సరైన బోధన చేయడం లేదని తల్లిదండ్రులు ఆరోపించారు. మంగళవారం మండల పరిధిలోని వేములనర్వలోని జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో పంద్రాగస్టు జెండా వేడుకల్లో విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులను నిలదీశారు. గత విద్యా సంవత్సరంలో 18 మంది విద్యార్థులు పదొవ తరగతి పరీక్షలు రాయగా వారిలో 9 మంది మాత్రమే ఉత్తీర్ణత సాధించడం ఏంటాని ప్రశ్నించారు. జెండా ఆవిష్కరణకు పాఠశాలలో ఎలాంటి ఏర్పాట్లు చేయలేదని గ్రామస్తులు, యువజన సంఘాల సభ్యులు ఉపాధ్యాయులతో వాగ్వావాదానికి దిగారు. ఇదే విషయమై పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సునీతను సంప్రదించగా పాఠశాలకు విద్యార్థులు తక్కువగా వచ్చారని, వారు గ్రామంలోకి ర్యాలీకి వెళ్లడంతో ఏర్పాట్లను చేయలేదని వివరించారు. విద్యార్థులు వచ్చిన వెంటానే ఏర్పాట్లు చేస్తామని ఆమె వివరించారు. పాఠశాలలో 18 విద్యార్థులు గత విద్యా సంవత్సరంలో పదవ తరగతి పరీక్షలకు హాజరు కాగా 9 మంది రెగ్యూలర్‌గా, 6 మంది సప్లమెంటరీ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించారని ఆమె చెప్పారు.

రక్తదానంతో ప్రాణదానం



రక్తదానం చేస్తున్న జైశ్రీరామ్ వాకింగ్ గ్రూప్ సభ్యులు

తాండూరు టౌన్: స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జైశ్రీరామ్ వాకింగ్ గ్రూప్ సభ్యులు మంగళవారం రక్తదానం చేశారు. స్థానిక ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి రక్తనిధి కేంద్రంలో 18 మంది సభ్యులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రక్తదానం ప్రాణదానంతో సమానమని, అత్యవసర పరిస్థితుల్లో రక్తం అందుబాటులో లేక అనేక మంది మృత్యువాత పడుతున్నారని పేర్కొన్నారు. అలాంటి మరణాలను తగ్గించాలంటే ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలని పిలుపు నిచ్చారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

ఆమనగల్లు: మాడ్గుల మండల కేంద్రంలోని ఆంజనేయస్వామి ఆలయంలో మంగళవారం పద్మశాలిసంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా మస్న అశోక్, ప్రధాన కార్యదర్శిగా కుకుడాల పెద్ద రాములు, ఉపాధ్యక్షుడిగా పాలాది సైదులు, కోశాధికారిగా ఏశాల శివ, కార్యదర్శులుగా మస్న కృష్ణయ్య, గోశిక రాజు, కార్యవర్గ సభ్యులుగా మస్న ప్రవీణ్, పెండం రాజు, అవ్వారి రాములు, సారంగి వెంకటేశ్వర్లు, గౌరవ అధ్యక్షుడిగా మస్న వినోద్, గౌరవ సలహాదారులుగా గంజి రమేష్, ఏశాల వెంకటేశ్వర్లు, గుర్రం సంతోష్‌బాబు ఎన్నికైయ్యారు.

మువ్వన్నెల రెపరెపలు



కొందుర్గు: జాతీయ జెండాకు వందనం చేస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

స్వాతంత్ర్య వేడుకల్లో భాగంగా మంగళవారం చేవెళ్ల, షాద్‌నగర్ నియోజకవర్గాల్లోని ఆయా గ్రామాల్లో జాతీయ జెండాలు ఎగురవేశారు. ఆయా కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు పాల్గొని స్వాతంత్ర్య సమరయోధుల సేవలను గుర్తు చేసుకున్నారు. – సాక్షి, నెట్‌వర్క్



షాద్‌నగర్: జెండా ఆవిష్కరించి, వందనం చేస్తున్న ఎమ్మెల్యే, నాయకులు



చేవెళ్ల: జెండాను ఎగుర వేస్తున్న మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి తదితరులు



చేవెళ్ల: ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద..



కొత్తూరు: మున్సిపల్ కార్యాలయం ఆవరణలో..



కొత్తూరు: ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో ..



కొందుర్గు: తహసీల్దార్ కార్యాలయం వద్ద ..



మొయినాబాద్‌లో విద్యార్థుల ర్యాలీ



శంకర్‌పల్లి: మండల పరిషత్ కార్యాలయం వద్ద



చేవెళ్ల: పీఏసీఎస్ వద్ద జెండా ఆవిష్కరిస్తున్న చైర్మన్ వెంకట్‌రెడ్డి, సభ్యులు



నందిగామ: ఎంపీడీఓ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ



మొయినాబాద్‌రూరల్: జెండాను ఎగురవేసిన ఎంపీపీ జేవంతు, అనంతరెడ్డి



జిల్లేడ్ చౌదరిగూడ: మండలపరిషత్ కార్యాలయం వద్ద..



షాబాద్: జెండా ఎగురవేసిన ఎంపీపీ కోట్ల ప్రశాంతిరెడ్డి, తదితరులు

మహిళల ఆరోగ్య సంరక్షణే ధ్యేయం

డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ జయలక్ష్మి

షాద్‌నగర్: మహిళల ఆరోగ్య సంరక్షణకు వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టిందని డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ జయలక్ష్మి పేర్కొన్నారు. మండలంలోని చించోడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహిస్తున్న ఆరోగ్య మహిళా శిబిరాన్ని మంగళవారం జయలక్ష్మి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఆరోగ్య శిబిరంలో వైద్యులు 60 కంటే ఎక్కువ మంది మహిళలను పరీక్షించాలని సూచించారు. మహిళలకు ఏ చిన్న ఆరోగ్య సమస్య వచ్చినా వెంటనే సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మహిళలకు ప్రత్యేక వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో రక్త సమూనాలను సేకరించి పరీక్షల నిమిత్తం కొండాపూర్‌లోని ఆస్పత్రికి పంపించాలని చెప్పారు. కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీనివాసులు, డాక్టర్ స్రవంతి, వైద్యాధికారులు సంధ్య, ప్రవీణ, ఉదయ్, రాజు, చంద్రకళ, శ్రీరామ, చంద్రకళ, సువర్ణ, మాధవి పాల్గొన్నారు.



వైద్య శిబిరాన్ని సందర్శించిన జయలక్ష్మి

అంబేడ్కర్ స్ఫూర్తితో ముందుకు..

సీఐ యాదయ్యగౌడ్

షాబాద్: యువత అంబేడ్కర్ స్ఫూర్తితో ముందుకు సాగాలని, కష్టపడి చదువుకొని లక్ష్యం దిశగా అడుగులు వేయాలని మండల వైస్ ఎంపీపీ జడల లక్ష్మీ రాజేందర్‌గౌడ్, సీఐ యాదయ్యగౌడ్ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని జైభీమ్‌కాలనీ కమాన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి, బాగా చదువుకుని ఉన్నతస్థాయికి ఎదగాలన్నారు. ప్రతి ఒక్కరు అంబేడ్కర్ చూపిన మార్గంలో నడుచుకోవాలన్నారు. అలాగే, మండల వైస్ ఎంపీపీ జడల లక్ష్మీ మాట్లాడుతూ.. జైభీమ్ కాలనీ కమాన్ వద్ద అంబేడ్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. అంబేడ్కర్ రాసిన రాజ్యాంగం వల్లే తెలంగాణ రాష్ట్రం సాధ్యమైందన్నారు. షాబాద్ గ్రామంలో సీసీ రోడ్డు, మురుగు కాల్వలు నిర్మాణానికి తమ వంతు సాయం చేస్తామన్నారు. జైభీమ్ కాలనీలో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్, మాజీ సర్పంచ్ వెంకట్‌యాదవ్, ఎస్ఐ మహేశ్వర్‌రెడ్డి, వ్యాపార వేత దండు విశ్వనాథం, నాయకులు ఇమ్రాన్, ముఖరం, రాంచందర్, జంగయ్య, కృష్ణ, నర్సింహులు, వెంకటేశ్, నరేష్ పాల్గొన్నారు.



జైభీమ్ కాలనీ కమాన్‌ను ప్రారంభిస్తున్న రాంచంద్రయ్య, సీఐ

కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలి



రాంరెడ్డి, నర్సింహారెడ్డిలకు నియామక పత్రం అందిస్తున్న నాయకులు

పీసీసీ ఉపాధ్యక్షుడు జనార్దన్‌రెడ్డి

చేవెళ్ల: కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాలని పీసీసీ ఉపాధ్యక్షుడు జనార్దన్ రెడ్డి అన్నారు. మంగళవారం పార్టీ మండల ప్రధాన కార్యదర్శిగా రాంరెడ్డి, సంయుక్త కార్యదర్శిగా నర్సింహారెడ్డిలను ఎన్నుకున్నారు. నియోజకవర్గం నాయకులు వసంతం, పీసీసీ సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్‌లతో కలిసి నియామక పత్రాలను వారికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రస్తుతం రాష్ట్రంలో బీఆర్ఎస్ వ్యతిరేక పవనాలు వీస్తున్నాయని అన్నారు. పార్టీకోసం నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేస్తే పార్టీ అధికారంలోకి వస్తుందని తెలిపారు. రానున్న ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు. కార్యక్రమంలో మండలపార్టీ నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, మల్లేశ్, పాండు, రాములు, గంగి యాదయ్య, శేఖర్, ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

ఎస్ఐ ఉద్యోగం సాధించడం అభినందనీయం

పీసీసీ ప్రధాన కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి

షాబాద్: యువత కృషి పట్టుదలతో చదివి ఎస్ఐ ఉద్యోగానికి ఎంపిక కావడం అభినందనీయమని పీసీసీ ప్రధాన కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని సోలీపేట్‌కు చెందిన మల్లేష్‌ను నాయకులు, కుటుంబసభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరుపేద కుటుంబంలో పుట్టిన కుమ్మరి మల్లేష్ తల్లిదండ్రుల కలను నిజం చేశాడని అన్నారు. ఎస్ఐగా ఉద్యోగం సాధించడంతో కుటుంబసభ్యులు, బంధువులు, హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చంద్రశేఖర్, ఎంపీటీసీ జయమ్మ, వెంకట్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు జనార్దన్‌రెడ్డి, నరేందర్, రాజేందర్‌రెడ్డి, హరికిషన్‌రెడ్డి, విఠల్, శ్రీనివాస్‌రెడ్డి, భాస్కర్, సతీష్‌చారి, ముఖేష్‌రెడ్డి, కృష్ణ, అఖిలాష్‌రెడ్డి, యాదయ్య, వెంకట్‌రెడ్డి తదితరులున్నారు.

పట్టుదల ఉంటే కానిది అసాధ్యం

షాద్‌నగర్: పట్టుదల ఉంటే కాదేది అసాధ్యమని మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి అన్నారు. రెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో మంగళవారం ఎస్ఐలుగా ఎంపికైన ఐదుగురు యువతీ యువకులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ.. దేశాభివృద్ధిలో యువత పాత్ర ఎంతో కీలకమన్నారు. యువత చిన్ననాటి నుంచి క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసిస్తే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చన్నారు. ఎస్ఐలుగా ఎంపికైన నరేందర్‌రెడ్డి, స్వాతి, సంధ్యారాణి, చంద్రశేఖర్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డిలకు పూలమాలలు, శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ వెంకట్‌రాంరెడ్డి, శ్రీవర్ధన్‌రెడ్డి, మంజులారెడ్డి, మదన్‌మోహన్, రవీందర్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, బాల్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, జితేందర్‌రెడ్డి, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.



షాద్‌నగర్: సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి



షాబాద్: మల్లేష్‌ను సన్మానిస్తున్న మధుసూదన్‌రెడ్డి

విద్యార్థులకు నగదు ప్రోత్సాహకం

వికారాబాద్ అర్బన్: మున్సిపల్ పరిధి కొత్తగడి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2022–23 విద్యా సంవత్సరం 10వ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు డాక్టర్ అనంత్ రెడ్డి ఆస్పత్రి యాజమాన్యం (అనంత్ రెడ్డి) స్మారకార్థం ఆయన కుటుంబీకులు నగదు ప్రోత్సాహకం అందజేశారు. దీపిక, సిరిపురం రుచిత, త్రిష, భార్గవి, మౌనిక, సబితలకు కలిపి రూ.20వేలు నగదు ఇచ్చారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మధుసూదన్ రెడ్డి ఆస్పత్రి డైరెక్టర్ డాక్టర్ గిరీష రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నర్సింహులు, అనంతయ్య, ఉమేష్, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

కళాకారుల పాత్ర ఎనలేనిది

జెడ్పీటీసీ దశరథ్‌నాయక్

కడ్తాల్: తెలంగాణ ఉద్యమంలో కళాకారుల పాత్ర ఎనలేనిదని, ప్రతి ఒక్కరూ వారిని ప్రోత్సహించాలని, జెడ్పీటీసీ, రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దశరథ్‌నాయక్ పేర్కొన్నారు. మంగళవారం జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కా ర్యక్రమంలో కోలాట కళాకారులకు ప్రోత్సాహకంగా రూ.30 వేలు, గంప లక్ష్మయ్య చారిటబు ల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 30 చీరలు పంపిణీ చేశా రు. సింగిల్‌విండో చైర్మన్ గంప వెంకటేశ్‌గుప్తా, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పర మేశ్, ఎంపీటీసీ లచ్చిరామ్‌నాయక్, సర్పంచ్ లు నాగమణి, హంశ మోత్యానాయక్, ఉప సర్పంచ్ రామకృష్ణ, లక్‌పతినాయక్, పాల్గొన్నారు.

విద్యార్థినికి ల్యాప్‌టాప్ అందజేత



వైష్ణవికి ల్యాప్‌టాప్‌ను అందజేస్తున్న కావ్య

చేవెళ్ల: ఇష్టంతో చదివితేనే చదువులో విద్యార్థులు రాణిస్తారని కందవాడ సర్పంచ్ అరుంధతి, ఉప సర్పంచ్ గౌండ్ల క్యావకృష్ణగౌడ్‌లు అన్నారు. మండలంలోని కందవాడ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి 10జీపీఏ సాధించిన వడ్ల వైష్ణవి అనే విద్యార్థికి ఉప సర్పంచ్ గౌండ్ల కావ్యక్రిష్ణగౌడ్ ల్యాప్‌టాప్‌ను అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి తన వంతు కృషి చేస్తున్నట్లు తెలిపారు. గతంలో ప్రకటించినట్లుగానే వైష్ణవికి ల్యాప్‌టాప్‌ను అందించినట్లు చెప్పారు. వైష్ణవిని స్ఫూర్తిగా తీసుకొని ఈ ఏడాది కూడా మంచి ఫలితాలు సాధించాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, నాయకులు పాల్గొన్నారు.

ఎన్కేపల్లి పాఠశాలలో..

మండలంలోని ఎన్కేపల్లిలోని ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గ్రామానికి చెందిన తాటికొండ కవిత టిఫిన్ బాక్సులు, గ్లాసులను విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ రాధా, విద్యాకమిటీ చైర్మన్ పావని, ఉపాధ్యాయులు సుధాకర్, కృష్ణ, గ్రామస్తులు యాదయ్య, మానేయ్య, మంజుల, ప్రమీల, లక్ష్మి ఉన్నారు.

ఏఎన్ఎంల డిమాండ్లను పరిష్కరించాలి

షాబాద్: రెండవ ఏఎన్ఎంలను భేషరుతుగా రెగ్యులర్ చేయాలని, న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని షాబాద్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చెందిన రెండో ఏఎన్ఎంల సంఘం అధ్యక్షులు లక్ష్మమ్మ పేర్కొన్నారు. మంగళవారం ఏఎన్ఎంలు తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ తహసీల్దార్ చిన్నఅప్పలనాయుడుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాష్ట్రంలో రెండవ ఏఎన్ఎంల అందరినీ ఎటువంటి పరీక్షలు లేకుండా రెగ్యులర్ చేయాలని కోరారు. జులై 26వ తేదీన విడుదల చేసిన మల్టీపర్పస్ హెల్త్ వర్కర్ నోటిఫికేషన్ వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఏఎన్ఎంలను ప్రభుత్వం రెగ్యులరైజ్ చేసిందని, పోరాడి తెచ్చుకున్న తెలంగాణలో మాత్రం పట్టించుకోకపోవడం బాధకమన్నారు. కార్యక్రమంలో సుజాత, విజయలక్ష్మి తదితరులున్నారు.



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఏఎన్ఎంలు